క్లుప్తంగా

కరణం దేముళ్లుకు సేవా పురస్కారం



విశాఖలో దేముళ్లుకు అవార్డు అందజేస్తున్న దృశ్యం

మాడుగుల రూరల్: ఒమ్మలికి చెందిన కరణం దేముళ్లుకు సేవా పురస్కారం లభించింది. ఈ మేరకు ఆయనకు విశాఖలో పౌర గ్రంథాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు దోమన చిన్నారావు ఆధ్వర్యంలో మోటివేషనల్ స్పీకర్ అలపాటి, డిప్యూటీ మాజీ స్పీకర్ దాడి సత్యనారాయణ అందజేశారు. ఈ అవార్డులు మరింత బాధ్యత పెంచుతాయని దేముళ్లు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కె. పెద్దిరాజు, శ్రీరామూర్తి, దాడి సురేష్, రవితేజ, సినీనటులు మల్లిక, సీత పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ లక్ష్మణరావు

రావికమతం: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని కొత్తకోట ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. కొత్తకోట హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం ఆయన మంచి, చెడులతోపాటు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సజ్జనులతో స్నేహాన్ని చేయడం ద్వారా మంచి అలవాట్లు అలవడుతాయన్నారు. ఎక్కువగా సెల్‌ఫోన్లు చూడొద్దని సూచించారు. సెల్‌ఫోన్ వాడకం వల్ల ఎక్కువగా అనారోగ్య సమస్య వచ్చే పరిస్థితి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

108 మందికి కళ్లద్దాల పంపిణీ

మాడుగుల రూరల్: వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా 108 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేసినట్టు మాడుగుల ఆప్తాలమిక్ అసిస్టెంట్ పి. నాగలక్ష్మి గురువారం తెలిపారు. కె.జె.పురం, కింతలి పీహెచ్‌సీలతోపాటు వడ్డాది పీహెచ్‌సీ పరిధిలోని నాలుగు సచివాలయాల్లో అక్టోబర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించారు. అందులో భాగంగా వీటిని అందించామన్నారు. 44 మందికి ఉచితంగా నేత్ర శస్త్రచికిత్సలు చేశామన్నారు.

విద్యలో సాంకేతిక విప్లవం

8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



నర్సీపట్నం: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, ఎంపీపీ రాజేశ్వరి



రోలుగుంట పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీరమణమ్మ



చీడికాడ: బైలపూడిలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఎంపీపీ జయమ్మ



మాకవరపాలెంలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సత్యనారాయణ



నాతవరం: చమ్మచింత హైస్కూల్‌లో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ శ్రీనాగగోపి

నర్సీపట్నం: డిజిటల్ విధానంతో సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థకు పెట్టపీట వేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎంపీపీ సుర్ల రాజేశ్వరితో కలిసి ఆమె ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుంచే ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టిందన్నారు. తరగతి గదుల్లో డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. బైజూస్ కంటెంట్‌తో కలిపి రూ. 33 వేల విలువ గల ఒక్కొక్క ట్యాబ్‌ను ఉచితంగా అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, ఎంపీడీవో జయమాధవి, ఎంఈవో సిహెచ్.తలుపులు, హెచ్‌ఎం రత్నం పాల్గొన్నారు.

చీడికాడ: విద్యలో సాంకేతిక విప్లవం దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఎంపీపీ కురచా జయమ్మ అన్నారు. బైలపూడి, చీడికాడ ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజ్యూస్ కంటెంట్‌తో కూడిన నూతన ట్యాబ్‌లను జెడ్పీటీసీ లాలం శారదావరలక్ష్మీతో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఎంఈవోలు రమణ, బొంజుబాబు మాట్లాడుతూ మండలంలో 530 ట్యాబ్‌లు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బైలపూడి ఉన్నత పాఠశాల పీఎంసీ చైర్మన్ గాడి రమణ పాల్గొన్నారు.

మాకవరపాలెం: మండలంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు 403 ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్టు ఎంపీపీ రుత్తల సత్యనారాయణ తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాలలో గురువారం వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌తో కలిసి ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మూర్తి, వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి, తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పెట్ల భద్రాచలం, మండల యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాడుగుల: నిరుపేద విద్యార్థులకు అధునాతన విద్యనందించడానికే బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లు అందజేస్తున్నామని ఎంపీపీ వేమవరపు రామధర్మజ అన్నారు. ఎంఈవో బి. దేముడమ్మ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్‌సీఎం పాఠశాలలో విద్యార్థులకు ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలంలోని 21 పాఠశాలల్లో 648 మంది విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోలుగుంట: విద్యకు పెద్దపీట వేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని జెడ్పీటీసీ సభ్యురాలు పోతల లక్ష్మీరమణమ్మ అన్నారు. వైఎస్సార్ యువజన విభాగం ప్రతినిధి, సినీనటుడు గొందు సిద్ధూతో కలిసి ఆమె స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 64 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వీటి వినియోగంపై హెచ్‌ఎం వరప్రసాద్ అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు శర్మ, శ్రీరామ్మూర్తి, రామశేషు పాల్గొన్నారు.

నాతవరం: పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి అన్నారు. చమ్మచింత హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెలకాడ కొండబాబు, ఉప సర్పంచ్ అప్పన దివాణం, హెచ్‌ఎం కె.శివరాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 20 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక

రావికమతం: కొత్తకోట మేజర్ పంచాయతీలో జోగాడ దరిమిశెట్టి, ఎర్ర, తంటపురెడ్డి కుటుంబీకులకు చెందిన 20 మంది రైతులు వైఎస్సార్‌సీపీలో గురువారం చేరారు. కొత్తకోట ఎంపీటీసీ -1 కుంచాలక్ష్మి జాగాడి వారి పాకల వద్ద, సచివాలయం -1 వద్ద రూ. 2 లక్షల చొప్పున నిధులతో రెండు బోర్లను ఏర్పాటు చేశారు. వీటితోపాటు ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. ధర్మిశెట్టి చిరంజీవి, అప్పలనాయుడు, అప్పారావు, జోగాడ రమణాజీ, సింహాద్రి, కొండబాబు, సత్యవతి, చిట్టిబాబు, భూలక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు 20 మందికి పార్టీ కండువాలు కప్పి నాయకుడు పందల దేవా శంకరరావు సాదరంగా ఆహ్వానించారు.

సీఎం జగన్‌కు ఘన స్వాగతం



చింతపల్లి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 25 లక్షలకు పెంపు చరిత్రాత్మకం

- ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచి ప్రతీ పేద కుటుంబానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కొండంత అండగా నిలుస్తున్నారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఎం. అలమండలో సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను ఆయన గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆరోగ్యశ్రీ వ్యయ పరిమితిని పెంచడం ఆనందంగా ఉందన్నారు.

– రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా

కె.కోటపాడు: స్థానిక సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో గురువారం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఆరోగ్యశ్రీ కౌంటర్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్ని రకాల వ్యాధులకు వైద్యం అందుతుందో, వారికి ప్రభుత్వం వెచ్చిస్తున్న నగదు వివరాలను రోగులకు వివరించాలని సూచించారు. అనంతరం వార్డుల్లో రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును తెలుసుకున్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: ప్రతి ఒక్కరికీ కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వ్యయం పెంచిందని ఎంపీపీ వేమవరపు రామధర్మజ అన్నారు. ఎం. కోడూరు సచివాలయంలో గురువారం ఆయన కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో చికిత్స అందించే వ్యాధులు సంఖ్య 1,059 నుంచి 3,257 పెంచిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, కె.జె.పురం పీహెచ్‌సీ వైద్యులు ప్రసాదుపాత్రుడు, లీలాప్రసాదు, సీహెచ్‌వో పుష్పమ్మ పాల్గొన్నారు.

న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష



నిరాహార దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు

చోడవరం రూరల్: రైతులు, భూ యజమానుల భూములను నిర్ధారించే హక్కును కోర్టుల నుంచి తొలగిస్తూ భూ యాజమాన్య చట్టంలో మార్పులు చేయడాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. గురువారం స్థానిక కోర్టుల సముదాయం బయట చోడవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. భూ యాజమాన్య చట్టం -2022 (ఏక్ట్ 27 ఆఫ్ 2023) సామాన్య రైతులకు నష్టం కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్ డిమాండ్ చేశారు. రిలే దీక్షలో అసోసియేషన్ కార్యదర్శి గొర్లె కృష్ణవేణి, సంయుక్త కార్యదర్శులు జి.పి.సత్యనారాయణ, బి.రాజు, లైబ్రేరీ సెక్రటరీ డి.జె.ప్రకాషరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రైతులందరికీ పరిహారం అందించండి

- మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: మిచాంగ్ తుఫాన్ బాధిత రైతులందరికీ నష్టపరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదేశించారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి అధ్యక్షతన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ వల్ల జిల్లాలోనే బుచ్చెయ్యపేట మండలంలోనే అత్యధిక వర్షపాతం నమోదైందన్నారు. నియోజకవర్గంలో పది వేల హెక్టార్లలో వరి, ఇతర పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వారందరికీ న్యాయం జరిగేలా పంట నష్టం నివేదికలను అధికారులు పంపించాలన్నారు. సీఎం జగనన్న పుట్టినరోజు సందర్భంగా గోవాడ సుగర్ ఫ్యాక్టరీ రైతుల బకాయిలకు రూ.12.85 కోట్లు విడుదలతోపాటు ఇటీవల వడ్డాది, విజయరామరాజుపేట వద్ద కూలిన వంతెనల స్థానంలో వాటి తాత్కాలిక, శాశ్వత నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆర్. భీమవరం, శివరాంపురం గ్రామాల్లో సర్వే, రెవెన్యూ సిబ్బంది 90 శాతం తప్పులు దొర్లేలా భూ సర్వే చేయడం వల్ల వేలాది మంది రైతులకు అన్యాయం జరిగిందని సర్పంచ్‌లు నమ్మి నీరజ అప్పలరాజు, అమ్మునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశానికి ఏ నాడూ ఆర్అండ్‌బీ అధికారులు రావడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి తీర్మానించారు. ఆర్. శివరాంపురంలో డీ ఫారం భూములకు టీడీపీ నాయకులు సృష్టించిన బోగస్ పట్టాలు రద్దు చేయాలని సర్పంచ్ నమ్మి నీరజ అప్పలరాజు సభ దృష్టికి తీసుకొచ్చారు. ట్రైనీ కలెక్టర్ స్మరణ్‌రాజ్, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, తహసీల్దార్ అరుణ్‌చంద్ర, ఐసీడీఎస్ పీవో ఉషారాణి, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, వ్యవసాయాధికారి భాస్కరరావు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగన్

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్
- వాడవాడలా ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు
- పార్టీ శ్రేణుల సమక్షంలో సంబరాలు
- విస్తృతంగా సేవా కార్యక్రమాలు



సీఎం జన్మదిన కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే గణేష్, పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్



ఎ.కోడూరులో కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



మాడుగులలో నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎంపీపీ రామధర్మజ, ఏఎంసీ చైర్మన్ కొండలరావు



చోడవరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన విప్ ధర్మశ్రీ



బుచ్చెయ్యపేటలో పేదలకు దుస్తులు అందిస్తున్న విప్ ధర్మశ్రీ



రోలుగుంట: జె.నాయుడుపాలెంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో ప్రజలు



కె.జె.పురం కళా వేదిక మీద కేక్ కట్ చేస్తున్న సర్పంచ్, పార్టీ నాయకులు



కింతలి పీహెచ్‌సీలో రోగులకు పాలు, రొట్టెలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్



చీడికాడ ఆస్పత్రిలో రోగులకు పండ్లు అందిస్తున్న దృశ్యం

కె.కోటపాడు/దేవరాపల్లి: కులం, మతం, పార్టీ అన్న తారతమ్యం లేకుండా పేద కుటుంబాల జీవన ప్రమాణాలను సంక్షేమంతో మెరుగుపర్చుతున్న ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం కె.కోటపాడు మండలం ఎ.కోడూరు, దేవరాపల్లి మండలం ఎం. అలమండలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల పార్టీ శ్రేణుల సమక్షంలో సీఎం జన్మదిన కేక్‌ను కట్ చేసిన డిప్యూటీ సీఎం చిన్నారులకు పంచిపెట్టారు. ఎం. అలమండలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కె.కోటపాడు 30 పడకల ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, వైస్ ఎంపీపీలు చింతల బుల్లి లక్ష్మి, రొంగలి సూర్యనారాయణ, సర్పంచ్ దాడి జగన్, మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి, ఎంపీటీసీలు పోతల వెంకటరావు, లెక్కల గౌతమి, వీఆర్వో పోతల శంకరరావు, ఉగ్రూకుల అప్పారావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి బండారు ప్రసాదరావు, చేనేత సొసైటీ అధ్యక్షుడు పొనగంటి రాంబాబు, సర్పంచ్‌లు గొర్రుపోటు వెంకటరావు, వేచలపు దొరబాబు, చీపురపల్లి అచ్చిబాబు, బొడ్డు తాతయ్యబాబు, బొడ్డు తాతయ్యబాబు, వంటాకు అప్పాజీ, బండారు ముత్యాలనాయుడు, దొగ్గ ఉమాశంకర్, ఆదిరెడ్డి రామునాయుడు, బోళం సందీప్, పొలిపిరెడ్డి రమణ, చల్లా నాయుడు, గొర్రుపోటు పార్థసారథి, పార్టీ గ్రామ అధ్యక్షురాలు బొడ్డు ప్రకాసి, ఆకుల సాయిప్రసాద్ పాల్గొన్నారు.

చోడవరంలో రక్తదానం శిబిరం

చోడవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వాడవాడలా గురువారం ఘనంగా నిర్వహించారు. బాణసంచాలు కాల్చి సంబరాలు చేశారు. చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరస్వామి, గోవాడ శివాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో జగన్‌మోహన్‌రెడ్డి పేరున ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు. చోడవరం కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఎమ్మెల్యే కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని కరణం ధర్మశ్రీ ప్రారంభించారు. యువకులు రక్తదానం చేశారు. పేదలకు దుస్తులు, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ జనం కష్టాలు తెలిసిన నాయకుడిగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడ్డ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం భావితరాలకు ఒక ఆదర్శమన్నారు. అడ్డూరులో మండల రైతు అభివృద్ధి మండలి చైర్మన్ నగిరెడ్డి నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. గాంధీ గ్రామంలో ఎంపీపీ కాసు, సర్పంచ్ గాడి అప్పారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి మొక్కలు నాటారు. గోవాడలో ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో శివాలయంలో పూజలు, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు బండారు సత్యనారాయణ ఆధ్వర్యంలో ముద్దుర్తి జంక్షన్ వద్ద జంగ కార్పొరేషన్ డైరెక్టర్ అప్పికొండ లింగబాబు కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఎంపీపీ గాడి కాసు, మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు శరగడం చిమ్మినాయుడు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు మొల్లి సోమునాయుడు, వైస్ ఎంపీపీలు బైన ఈశ్వరరావు, బుద్ద గంగరాజు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు నాగులాపల్లి రాంబాబు, ఎంపీటీసీల ఫ్లోర్ లీడర్ పల్లా రమణ, జిల్లా కార్యదర్శి పోతల ప్రసాద్, సర్పంచ్‌లు మొల్లి ఈశ్వరరావు, శానాపతి రాజశేఖర్, మూడెడ్ల శంకరరావు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణలకు తినిపించారు. మొక్కలు నాటి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు అందించారు. రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి కె. అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చిన బాబు, జిల్లా కార్యదర్శి జోగా కొండబాబు, కోఆపరేటివ్ అధ్యక్షుడు సుంకరి శ్రీను, సచివాలయ మండల కన్వీనర్ కె అప్పలనాయుడు, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు దేవర అప్పారావు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ఏరియా ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో స్థానిక పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఎమ్మెల్యే రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. 148 మంది రక్తదానం చేశారు. దీనికి ముందు పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్‌తో కలిసి సీఎం జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జన్మదిన వేడకల సందర్భంగా 13 ఏళ్లగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్ మాట్లాడుతూ సీఎం సంక్షేమ పాలనతో రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. మరలా సీఎంగా జగన్ రావాలని కోరుకుంటున్నారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ నీలవేణిదేవి, డాక్టర్ లత, ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, రుత్తల సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్ ఉన్నీషాబేగం, కర్రి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, పార్టీ మండల అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, లెక్కల సత్యనారాయణ, పార్టీ టౌన్ మహిళా అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, లగుడు స్వామి, నాయకులు బేతిరెడ్డి విజయ్, పెట్ల అప్పలనాయుడు, గుడివాడ లచ్చబాబు, ఎంఎల్‌వో సుర్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాడుగుల: వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్‌లో ఎంపీపీ వేమవరపు రామధర్మజ సీఎం వైఎస్ జగన్ జన్మదిన కేక్ కట్ చేశారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఆర్‌సీఎం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు రొట్టెలు, పండ్లు, బస్తా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆస్పత్రుల్లో పాలు రొట్టెలు పంచిపెట్టారు. ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనువాస్, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనువాసరావు, ఎంపీటీసీలు పాలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, కుక్కర శ్రీధర్, వార్డు మెంబరు శీలామంతులు జ్యోతి, నాయకులు పుట్టా మురళి, జవ్వాది వరహాలు, ఎడ్ల హేమంత్ కుమార్, కొట్యాడ భాస్కరరావు, ఎస్. సత్తిబాబు పాల్గొన్నారు.

చీడికాడ: మండలంలోని 23 పంచాయతీల్లో పార్టీ శ్రేణులు కేకులు కట్ చేసి బాణసంచా కాల్చి వేడుకలను నిర్వహించాయి. బైలపూడిలో పార్టీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు ఆధ్వర్యంలో ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం కేకు కట్ చేసి చేశారు. చీడికాడ బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి స్థానిక పీహెచ్‌సీలో దివ్యాంగులకు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. అనంతరం ఆరోగ్యశ్రీ కార్డులను ఎంపీడీవో జయప్రకాష్‌తో కలిసి పంపిణీ చేశారు. యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, ఈర్లె చైతన్య, సుంకర శ్రీను, నందారపు రమణబాబు, జి.దేవినాయుడు, జె.ఈశ్వరరావు, పరువాడ మహేష్, అప్పారావు, ధర్మిశెట్టి కొండబాబు, మోసూరి సన్నిబాబు, కురచా నారాయణమూర్తి, రమణ పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: కింతలి పీహెచ్‌సీలో గర్భిణులకు, బాలింతలకు వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ రొట్టెలు, పండ్లు, పాలు పంచిపెట్టారు. మాజీ సర్పంచ్ సత్యంనాయుడు, నాయకులు సహదేవుడు పాల్గొన్నారు. తాటిపర్తి సచివాలయంలో మాజీ సర్పంచ్ అల్లంగి సంజీవ్ కేక్ కటింగ్ చేశారు. ఎం. కోటపాడులో ఉప సర్పంచ్‌లు శానాపతి గంగాధర్, కరణం రాము, సారథ్యంలో ఎం. కోడూరులో పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, పడాల అప్పలనాయుడు సారథ్యంలో కేక్ కటింగ్ చేసి, పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఒమ్మలిలో పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి బోద్దాపు భాస్కరరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. కె.జె.పురంలో సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కాళ్ల రాము, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, ఏఎంసీ కమిటీ డైరెక్టర్ భీశెట్టి జగ్గప్పారావు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచారు.

రోలుగుంట: మండలంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు తన చాంబర్‌లో కేక్ కట్ చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు గొర్లె వెంకటరామన్, సర్పంచ్ కర్రి రాము, ఎంపీటీ సతీష్, మాజీ సర్పంచ్‌లు కుంచంగి హరిబాబు, పరవాడ చిన్ని, పాచిలి రామకృష్ణ పాల్గొన్నారు. జె. నాయుడుపాలెంలో వైఎస్సార్‌సీపీ యూత్ ఆధ్వర్యంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

మాకవరపాలెం: బూరుగుపాలెం సచివాలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్ భీమిరెడ్డి గోవిందరావు కేక్ కట్‌చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు నాల్గొన్నారు.

రావికమతం: మండలంలో సీఎం జన్మదిన వేడుకను గురువారం పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. ఒకరికొకరు తినిపించుకున్నారు. రావికమతంలో ఎంపీపీ పైల రాజు, పార్టీ అధ్యక్షుడు ఎం.మహలక్ష్మినాయుడు, ముఖ్య నాయకుడు గాలి రమణబాబు పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.